కట్టా శేఖర్‌రెడ్డికి మండలి చైర్మన్ గుత్తా పరామర్శ

కట్టా శేఖర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మాడ్గులపల్లి, డిసెంబర్ 26: సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ కట్టా శేఖర్ రెడ్డి మాతృమూర్తి కట్టా జానమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని కట్టా శేఖర్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం జానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలల సమస్యలను పరిష్కరించాలి

- రాష్ట్ర అఫియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాశ్

సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాశ్

రామగిరి, డిసెంబర్ 26: ప్రభుత్వ కళాశాలలతో సమానంగా నాణ్యమైన, గుణాత్మక విద్యనందిస్తూ ఉన్నత విద్యావ్యాప్తిలో కీలక భూమిక పోషిస్తున్న అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపాలని రాష్ట్ర అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ వీసీ ప్రకాశ్ కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో గల నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యూనివర్సిటీ కళాశాలలకు దీటుగా తమ కళాశాలల్లో అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన చేస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర కమిటీ ఎన్నిక ఉన్నందున జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర కేజీ టు పీజీ విద్యా సంస్థల రాష్ట్ర కన్వీనర్ గింజల రమణారెడ్డి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో కళాశాలల నిర్వహణ కష్టంగా మారిందని, వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఎంజీయూ పరిధిలోని ఉమ్మడి జిల్లా కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్‌రావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు బి. సూర్యనారాయణ రెడ్డి, నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వ్యహర్త మారం నాగేందర్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఆదిత్య, మధుసూదన్ రెడ్డి, కె.రామ్మోహన్, కాకతీయ నర్సింహా రెడ్డి, ఆంజనేయచారి, ఉమ్మడి జిల్లాలోని పలు కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎస్పీ అపూర్వరావుకు ప్రజాసంఘాల వినతి

ఎస్పీ అపూర్వరావుకు వినతిపత్రం అందిస్తున్న సామాజిక, ప్రజా సంఘాల నాయకులు

రామగిరి, డిసెంబర్ 26 : దళిత విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ మృతిపై సమగ్రవిచారణ జరిపించాలని కోరుతూ సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఎస్పీ అపూర్వరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, మాల మహానాడు జాతీయ నాయకుడు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ సాయికుమార్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఉంటూ స్థానిక ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ ఒకేషనల్ కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడని, ఈ నెల 23న రాయిని గుడెం వద్ద రైలు పట్టాలపై శవమై కనిపించాడని తెలిపారు. రాత్రి అతడికి ఎవరో ఫోన్ చేస్తే వెళ్లాడని, ఈ విషయమై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి గోలి సైదులు, టీవీవీ జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షమయ్య, చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్ పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

శాలిగౌరారం, డిసెంబర్ 26 : మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం కొత్త కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తాళ్లూరి వెంకన్న, రంగు వీరయ్య, నిమ్మల యాదగిరి, అధ్యక్షుడిగా కోక చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా మాదగోని వెంకట్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరి రమేశ్, సహాయ కార్యదర్శిగా బుషిగంపల శ్రీను, కోశాధికారిగా బట్ట లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో సుదర్శన హోమం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 26 : మండలంలోని గోపాలయపల్లి గుట్టపై ఉన్న వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకొని దేవాలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సుదర్శ హోమాన్ని నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

గోపలాయపల్లిలో వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : సాయిబాబా దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

చెర్వుగట్టులో రామలింగేశ్వరుడి కల్యాణం

నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా రామలింగేశ్వర స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు దేవాలయ సిబ్బంది మౌలిక వసతులు కల్పించారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి, డిసెంబర్ 26: మండల కేంద్రంలోని శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ కొత్త వస్త్రాలు, పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

భక్తి శ్రద్ధలతో దత్త జయంతి

మిర్యాలగూడ, డిసెంబర్ 26: దత్త జయంతిని మిర్యాలగూడ రైల్వే కాలనీలోని సాయి దత్త ఆశ్రమంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున పంచామృతాలతో దత్తాత్రేయుడికి అభిషేకాలు జరిపారు. అనంతరం ప్రత్యేక పూజలు, వ్రతాలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, కోశాధికారి మట్టయ్య, గురుస్వామి జానకిరాముడు, సోమన్న, జగన్నాథరావు, శ్రీనివాస్‌బాబు, అంజిబాబు, విక్రమ్ పాల్గొన్నారు.

సాయిదత్త ఆశ్రమంలో పూజలు చేస్తున్న భక్తులు

నకిరేకల్‌లో

నకిరేకల్ : షిర్డీ సాయి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని సాయి బాబా మందిరంలో మంగళవారం దత్తాత్రేయ జయంతి, మండల పూజ నిర్వహించారు. సాయినాథుడికి, దత్తాత్రేయ స్వామికి మహాన్యాస పూర్వక అభిషేకం నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ వ్రతం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పోతుల రాములు, యాట మధుసూదన్‌రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, బొల్లం సత్తయ్య, ముప్పారం శ్రీనివాస్, బండారు వేణుగోపాల్, గోలి మంజుల, లోకసాని అనిత, శ్రీనివాస్, బ్రహ్మదేవర వేణు, శ్రీనివాస్, వెంకటరమణ పాల్గొన్నారు.

టీఎఫ్ఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గిరిబాబు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 26 : స్టేట్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (టీఎఫ్ఏ) ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నల్లగొండకు చెందిన వ్యాయమా ఉపాధ్యాయుడు బొమ్మపాల గిరిబాబు ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన టీఎఫ్ఏ జనరల్ బాడీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఫుట్‌బాల్ క్రీడను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ డిసెంబరు 26: జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ శంకరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గొల్లగూడ , పెద్దబండ, అవుటడోర్ స్టేడియం దాని పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

29న కట్టంగూర్ మండల సర్వసభ్య సమావేశం

కట్టంగూర్, డిసెంబర్ 26 : కట్టంగూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెళ్ల సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

విశ్రాంత ఉద్యోగి దస్తగిరికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నివాళి

కట్టంగూర్, డిసెంబర్ 26 : ఎంపీడీఓ కార్యాలయ విశ్రాంత సబార్డినేట్ ఎండీ దస్తగిరి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డితో పాటు స్థానిక నాయకులు దస్తగిరి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. విధి నిర్వహణ సమయంలో దస్తగిరి సేవలను గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, మాజీ జడ్పీటీసీలు మాదయాదగిరి, సుంకరిబోయిన నర్సింహ నాయకులు ఉన్నారు.

నేటి నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

నల్లగొండ, డిసెంబర్ 26 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర బుధవారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభం కానున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్, యాత్ర జిల్లా నోడల్ అధికారి టి. శ్రామిక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ వద్ద యాత్ర ప్రారంభం అవుతుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆధార్ కార్డు జారీ, ఇతర కేంద్ర పథకాల మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు తగిన పత్రాలతో హాజరు కావాలని కోరారు. ఈ యాత్ర నల్లగొండ మున్సిపాటిటీ పరిధిలో రెండు రోజులు కొనసాగుతుంది తెలిపారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

దేవరకొండ : సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి

రామగిరి : నల్లగొండలో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

రామగిరి, డిసెంబర్ 26: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, పబ్బు వీరస్వామి, విశ్వనాథుల లెనిన్, యూసుఫ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలోని సాగర్‌రోడ్డులో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ. సయ్యద్, నాయకులు ధీరావత్ లింగానాయక్, వల్లపట్ల వెంకన్న, గోగుల యాదగిరి, గువ్వల అంజయ్య, బంటు రాజేశ్వరి, ఎస్‌కే. షమీం, లింగంపల్లి సైదమ్మ, గువ్వల మట్టయ్య, జయలక్ష్మి పాల్గొన్నారు.

దేవరకొండ/దేవరకొండ రూరల్ : పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో, మండలంలోని పడ్మట్‌పల్లి, జిల్లేపల్లి, తూర్పుపల్లి, ఎల్లారెడ్డి బావి, తెలుగుపల్లి, పాత్లావత్ తండాలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, గంగిడి రాంరెడ్డి, యాదయ్య, జక్కా మాధవరెడ్డి, మైనొద్దీన్, గోవర్ధన్, కడారి నర్సింహ పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవన్‌కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ మండల కార్యదర్శి ఎండీ అక్బర్, నాయకులు లింగయ్య, బొడిగె సైదులు, జిల్లా సత్యం, ఎస్‌కే షరీఫ్, మేకల భిక్షం పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుమ్మికొండ వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లాచారి, కల్లు చరణ్‌రెడ్డి, సుంకయ్య, కురాకుల వెంకటయ్య, హరి, హర్షనాయక్, సోమ్లానాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు జానారెడ్డి పరామర్శ

వెంకట్రావమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జానారెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 26 : మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాతృమూర్తి వెంకట్రావమ్మ ఇటీవల మృతి చెందారు. మంగళవారం సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి బీఎల్ఆర్ నివాసానికి వెళ్లి వెంకట్రావమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలు, ముదిరెడ్డి నర్సిరెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, గాయం ఉపేందర్‌రెడ్డి, శాగ జలంధర్‌రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, అమృతారెడ్డి ఉన్నారు.

రేపటి నుంచి గ్రామ సభలు

చందంపేట, డిసెంబర్ 26 : ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు మండలంలోని 28 గ్రామపంచాయతీలలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలను నిర్వహించనున్నట్లు తాసీల్దార్ రాములు, ఎంపీడీఓ రాములునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఆరు గ్యారంటీలకు సంబంధించిన అర్జీలను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 28న బుడ్డోనితండా, బిల్డింగ్‌తండా, చందంపేట, మోత్యతండా, 29న మానావత్ తండా, ముడుదండ్ల, మూర్పునూతల, రేకులగడ్డ, 30న హంక్యాతండా, పోలేపల్లి, పోల్యనాయక్‌తండా, యాపలపాయ తండా, జనవరి 2న బొల్లారం పట్టి, గాగిళ్లాపురం, గుంటిపల్లి, పాత తెల్దేవర్‌పల్లి,3న గన్నెర్లపల్లి, కాట్రావత్‌తండా, పాత కంబాలపల్లి, 4న కంబాలపల్లి, పెద్దమూల, యల్మలమంద, 5న చిత్రియాల, గువ్వల గుట్ట, కోరుట్ల, 6న అచ్చంపేటపట్టి, పొగిళ్ల, తెల్దేవర్‌పల్లి గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

- నాలుగు లక్షల ఆస్తి నష్టం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన ఘటన మండలంలోని వావిళ్లపల్లిలో మంగళవారం జరిగింది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆడపు శంకరయ్య, లక్ష్మమ్మ నిరుపేద వృద్ధ దంపతులు. లక్ష్మమ్మ మానసిక వికలాంగురాలు. మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరుగడంతో గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో వారు కూడబెట్టిన పింఛన్ డబ్బులతో పాటు ఇతరత్రా కలిపి రూ.1.50 లక్షల నగదు, బియ్యం, బట్టలు, సామగ్రి కాలి బూడిదయ్యాయి. దాదాపు నాలుగు లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

మంగళహారతులతో పల్లకీ సేవలో పాల్గొన్న మహిళలు

రామన్నపేట, డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పాశుర పఠనం అనంతరం గాతనామర్చన జరిగింది. పురవీధుల్లో గోదాదేవి అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. పల్లకీని మోసి భక్తి భావం చాటుకున్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

త్రిపురారం, డిసెంబర్ 26: బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని పెద్దదేవులపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్నయాదవ్ అన్నారు. పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అంబటి నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. అతడికి పార్టీ బీమా నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును మంగళవారం మృతుడి భార్యకు అందించారు. ఆయన వెంట అంబటి వెంకన్న ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కును అందిస్తున్న వెంకన్నయాదవ్

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

మిర్యాలగూడటౌన్, డిసెంబర్ 26: మిర్యాలగూడ ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న సమస్యలు, ప్రయాణికుల సలహాల కోసం బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు సెల్: 9959226308 నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

నీలగిరి, డిసెంబర్ 26 : బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నల్లగొండ పట్టణంలోని పానగల్ శివారులో ఉదయసముద్రం రిజర్వాయర్ కట్ట కింద మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిప్పర్తి మండలం ఎర్రగడ్డలగూడేనికి చెందిన కొల్లు దామోదర్‌రెడ్డి(42) నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్‌లో నివాసముంటున్నాడు. వ్యవసాయ పనుల నిమిత్తం గ్రామానికి వెళ్లి తిరిగి నల్లగొండకు బైక్‌పై బయల్దేరాడు. పానగల్ కట్టవద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టడంతో దామోదర్‌రెడ్డి కిందపడి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. నల్లగొండ టూటౌన్ ఎస్ఐ రావుల నాగరాజు ఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మెడికో..

చిట్యాల, డిసెంబర్ 26 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికల్ విద్యార్థి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ రవి తెలిపారు. సోమవారం సాయంత్రం చిట్యాల శివారులో బైక్‌ను కారు ఢీకొనడంతో నార్కట్‌పల్లి కామినేని మెడికల్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. జడ్చర్ల ఇందిరానగర్‌కు చెందిన బిరుదు సాయితేజ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

నీలగిరి, డిసెంబర్ 26 : ఇంటి స్థలం విషయంతో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతుండడంతో మనస్తాపానికి గురైన పానగల్‌కు చెందిన లోకనబోయిన భిక్షపతి(56) మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నల్లగొండ టూటౌన్ ఎస్ఐ రావుల నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్షపతితో పాటు మరో ఇద్దరు అన్నలు తమకు ఉన్న 270 గజాల ఇంటిస్థలాన్ని సమానంగా పంచుకున్నారు. ఈ విషయమై ఎలాంటి కాగితాలు రాసుకోలేదు. అతడి ఇద్దరు సోదరులు మరణించడంతో ఇటీవల ఇంటి స్థలం విషయంలో కుటుంబ సభ్యుల మధ్య గొడవ ప్రారంభమైంది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన భిక్షపతి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న స్కూటీ

- ఒకరు దుర్మరణం.. మరొకరికి తీవ్ర గాయాలు

నల్లగొండ సిటీ, డిసెంబరు 26 : స్కూటీ అదుపుతప్పి డివైడర్ పక్కనే ఉన్న స్ట్రీట్‌లైట్ స్తంభాన్ని ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన కనగల్ మండల పరిధిలోని లింగేటం స్టేజీ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హాలియాకు చెందిన దోరేపల్లి తరుణ్(26) తన మిత్రుడు ఉప్పునూతల చరణ్‌తో కలిసి సోమవారం అర్ధరాత్రి హాలియా నుంచి నల్లగొండకు టీవీఎస్ స్కూటీపై బయల్దేరాడు. స్కూటీని అతివేగంగా నడుపుతూ లింగోటం స్టేజీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పక్కనే ఉన్న స్ట్రీట్‌లైట్ స్తంభాన్ని ఢీకొట్టాడు. దాంతో తీవ్రంగా గాయపడిన తరుణ్ అక్కడికక్కడ